GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 325 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 03-06-2025 | పేజీలు : 3

## మిస్ వరల్డ్ పోటీ విజేతలకు తేనీటి విందు

- హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి



**టీ మీడియా, జూన్ 2,హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా మిస్ వరల్డ్ పోటీ విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం రాజ్‌భవన్‌లో తేనీటి విందు కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి, మిస్ వరల్డ్-2025 ఓపల్ సుచాత చువాంగ్? శ్రీ, మొదటి రన్నరప్ హాసెట్ డెరెజే (ఇథియోపియా), రెండో రన్నరప్ మయా క్లైడా (పోలండ్), మూడో రన్నరప్ ఆరేలి జోచిమ్ (మార్టినిక్) సీఎస్, డీజీపీ, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, నిర్మాత దిల్ రాజు దంపతులు సహా పలువురు హాజరైయ్యారు.అనుభావాలను పంచుకున్న అందాల భామలు : అంతకు ముందు ఆదివాసీలతో కలిసి సుందరీమణు నృత్యం చేశారు. అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్? వర్మను అందాల భామలు మర్యాదపూర్వకంగా కలిశారు. అందాల భామలు తమ తమ అనుభావాలను పంచుకున్నారు.

**జయజయహే తెలంగాణ గీతం**

తేనేటి విందు ప్రారంభానికి ముందు జాతీయగీతాలపనలో ప్రముఖులంతా పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణను అందరూ ముక్తకంఠంతో ఆలపించారు. దీంతో రాజ్?భవన్? వాతావరణం అంతా పండుగను తలపించింది.

# ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ

## రైజింగ్ 2047 పాలసీ డాక్యుమెంట్

### రాష్ట్ర అవతరణ వేడుకల్లోసీఎం రేవంత్ రెడ్డి



**టి మీడియా, జూన్ 2,హైదరాబాద్ బ్యూరో :**

ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ డాక్యుమెంట్ రూపొందించామని సీఎం రేవంత్? రెడ్డి స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణను గొప్ప అభివృద్ధి పథంలో నడిపించాల్సి ఉందన్నారు. తెలంగాణకే ప్రత్యేకమైన ఉత్పత్తులను ప్రపంచానికి చూపించామని తెలిపారు. పెట్టుబడులు, పర్యాటకానికి తెలంగాణలో ఉన్న అనుకూలతలను ప్రపంచానికి చూపించామని వివరించారు. సికింద్రాబాద్? పరేడ్?గ్రౌండ్?లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్? రెడ్డి పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని ముఖ్యమంత్రి స్వీకరించారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే మా అజెండా : ఈ సందర్భంగా సీఎం రేవంత్? రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ గెలుపొందాక బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే మా అజెండా అనీ, పదేళ్ల పాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామని తెలిపారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలు మహిళలు అని పేర్కొన్నారు. మహిళా సంఘాల బస్సులను ఆర్టీసీకి అద్దెకు తీసుకుని వాళ్లకు ఆదాయం కల్పిస్తున్నామని వివరించారు.



**సన్నబియ్యం సాగు పెరిగింది**

మహిళా సంఘాలకు క్యూఆర్? కోడ్?తో కూడిన కార్డులు ఇవ్వాలని భావిస్తున్నట్లు సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. క్యూఆర్? కోడ్? కార్డు ఉన్న మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించే పథకాన్ని తీసుకువస్తామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజాప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రైతులకు రూ.2 లక్షలలోపు రుణాలు మాఫీ చేశామని సంతోషించారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో రూ.26 వేల కోట్లు వేశామని, సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటాల్?కు రూ.500 బోనస్? ఇస్తున్నామని ఆనందించారు. బోనస్? పంపిణీ వల్ల రాష్ట్రంలో సన్నవడ్ల సాగు గణనీయంగా పెరిగిందని, ఇవాళ రాష్ట్రంలో 2.75 లక్షల టన్నుల సన్నధాన్యం వస్తోందని సీఎం రేవంత్ సంతోషం వ్యక్తం చేశారు.రైతులకు వివాదాలు లేని భూములు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం. భూమి వివాదాలు లేకుండా చేసేందుకే భూభారతి తీసుకువస్తున్నాం. ఉద్యోగ నియామకాల్లో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరుస్తూ వారి విశ్వాసాన్ని పొందాం. సివిల్స్‌కు ఎంపికైన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం ఇస్తున్నాం. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. గురుకుల విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో ఉండాలనేది ప్రభుత్వ ఉద్దేశం. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. రూ.200 కోట్లతో నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాలు నిర్మిస్తున్నాం' అని సీఎం రేవంత్? రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాన్ని ప్రక్షాళన చేపట్టాం. ప్రభుత్వ వసతిగృహం విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచింది. ఉస్మానియా ఆస్పత్రికి పూర్వ వైభవం తీసుకువస్తాం. పేదల ఆరోగ్యం కాపాడటమే ఈ ప్రభుత్వ లక్ష్యం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. దేశంలో దాదాపు వందేళ్ల క్రితం కులగణన జరిగింది. వందేళ్లలో జరగని కులగణనను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక చర్యతో కేంద్రంలో కూడా కదలిక వచ్చింది. వచ్చే జనగణనలో కులగణన కూడా చేర్చుతామని ఇటీవల కేంద్రం ప్రకటించింది. కేంద్రం తీసుకున్న కులగణన నిర్ణయానికి తెలంగాణ కులసర్వేనే కారణం." - రేవంత్? రెడ్డి, ముఖ్యమంత్రి

**తెలంగాణ పోలీసులు నంబర్ వన్**

శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు దేశంలోనే ముందున్నారని సీఎం రేవంత్? రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల తెలంగాణ పోలీసులు జాతీయ స్థాయిలో అవార్డులు కూడా అందుకున్నారని ఆనందించారు. డ్రగ్స్?, నేరాల నియంత్రణలో తెలంగాణ పోలీసులు ముందున్నారని, సైబర్ నేరాల నివారణ, సొమ్ము రికవరీలో తెలంగాణ పోలీసుల పనితీరు నంబర్?వన్? అని సంతోషించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన భారత్? సమ్మిట్?లో 100 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. మిస్? వరల్డ్? పోటీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణలోని పర్యాటక ప్రదేశాలు, గొప్ప కట్టడాలను ప్రపంచానికి చూపించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.




## 9 మందికి రూ.కోటి పురస్కారం

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తొమ్మిది మందికి కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి అందించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు, కళాకారులు, సాహితీవేత్తలు ఇలా 9 మందికి రూ.కోటి నగదు పురస్కారాన్ని అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ముఖ్యమంత్రి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్ర అవతరణ వేడుకల్లో పరేడ్? గ్రౌండ్స్?లో సీఎం రేవంత్? రెడ్డి వారికి నగదు పురస్కారాన్ని అందించారు.

## ఆగస్టు 15 నాటికి భూ సమస్యలు పరిష్కరిస్తాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**టి మీడియా, జూన్ 2,పాలకుర్తి :**



వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి తెలంగాణలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. భూభారతితో రెవెన్యూ సమస్యలు పరిష్కారం అవుతాయని,ఈనెల 20 వరకు అధికారులే ప్రజల వద్దకు వస్తారని తెలిపారు. జనగామ జిల్లాలోని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడారు. రెవెన్యూ వ్యవస్థ గ్రామాలకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తుందని, అన్ని మండలాల్లో శిక్షణ ఇచ్చిన సర్వేయర్లతో సర్వే జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని పునరుద్ఘాటించారు.

**గ్రామ పరిపాలన అధికారులు**

సర్వేయర్ల కొరత సమస్య పరిష్కారం చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని, లైసెన్స్?డ్? సర్వేయర్లుగా 6 వేల మందిని తీసుకునేందుకు పరీక్షలు నిర్వహించిన అనంతరం ఎంపిక చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 10,956 రెవెన్యూ గ్రామాలకు గాను 3500 మంది గ్రామ పరిపాలన అధికారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.భూభారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం. రేపట్నుంచి ఈనెల 20 వరకు అధికారులే ప్రజల వద్దకు వస్తారు. రెవెన్యూ వ్యవస్థ గ్రామాలకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తుంది. ఆగస్టు 15 నాటికి భూ సమస్యలు పరిష్కరిస్తాం. అన్ని మండలాల్లో శిక్షణ ఇచ్చిన సర్వేయర్లతో సర్వే. ఇళ్లు ఇచ్చే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తాం"
-మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

మొత్తంగా ఐదేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, 15 నెలల్లోనే నాలుగున్నర లక్షల ఇళ్ల మంజూరును చేపట్టినట్లు చెప్పారు. 400 నుంచి 600 చదరపు అడుగులలోపు మాత్రమే ఇళ్లను నిర్మించుకోవాలని, వాటికి సంబంధించిన బిల్లులను వెంటనే చెల్లించే

మిగతా 3లో..

## 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం

### సీఎం చంద్రబాబు

**టి మీడియా, జూన్ 2,అమరావతి బ్యూరో:**



పర్యావరణపరంగా కీలకమైన కొల్లేరు సరస్సును పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యలను మానవీయ కోణంలో చూసి పరిష్కరించాలని తెలిపారు. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. కొల్లేరు పరిధిలో ఉన్న మూడు లక్షల మంది ప్రజలు కాంటూరు పరిధి అంశంతో చాలా కాలంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా సరస్సులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్ ట్రీట్?మెంట్ జరగాలని అన్నారు.కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలన్నారు. కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయని తెలిపారు. కాంటూరు సమస్య ఉన్నందు ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీ, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలని తెలిపారు.పక్షులు, పర్యావరణంతో పాటు ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలన్నారు. రాష్ట్రంలో గతేడాది 29 శాతం వరకు గ్రీన్ కవర్ అయ్యిందని, ఈ ఏడాదికి 30.5 శాతానికి పెరిగిందని వెల్లడించారు. ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంతంతో సహా రాష్ట్రంలో పచ్చదనం 2033 నాటికి 37 శాతానికి, 2047కి 50 శాతానికి చేరుకునేలా కార్యాచరణ ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.ఇదే సమయంలో ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములు కావాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా ట్రీ గార్డులతో ప్లాంటేషన్ చేయాలని తెలిపారు.

## 11న కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్

### పీసీ ఘోష్ కమిషన్ ప్రకటన

**టి మీడియా, జూన్ 2,హైదరాబాద్ బ్యూరో :**



కాళేశ్వరం విచారణ కమిషన్ ముందు బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కావాల్సిన తేదీ మారింది. గతంలో ఆయన ఈ నెల 5న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. తాజాగా కేసీఆర్ విజ్ఞప్తి మేరకు విచారణ తేదీని ఈనెల 11కు మార్చారు. ఈ మేరకు కాళేశ్వరం అక్రమాలపై విచారణ జరుపుతున్న పీసీ ఘోష్ కమిషన్ ప్రకటన విడుదల చేసింది.

**ప్రభుత్వ పెద్దలను విచారించనున్న కమిషన్**

జూన్? 5న విచారణకు కేసీఆర్? రావాలని జస్టిస్? పీసీ ఘోష్? కమిషన్? నోటీసుల్లో పేర్కొంది. అలాగే జూన్? 6న ఎమ్మెల్యే హరీశ్?రావు, జూన్? 9న ఎంపీ ఈటల రాజేందర్?కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ ముగ్గురు కమిషన్? కార్యాలయంలో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ప్రాజెక్టు, ఆనకట్టల నిర్మాణంపై అప్పటి ప్రభుత్వ పెద్దలను సైతం కమిషన్? విచారించనుంది.సీఎంగా, కొంతకాలం ఇరిగేషన్? మంత్రిగా ఉన్న కేసీఆర్?, కొంతకాలం ఇరిగేషన్, ఆర్థిక మంత్రిగా ఉన్న హరీశ్?రావు, కొంతకాలం ఆర్థిక మంత్రిగా ఈటల రాజేందర్? పని చేశారు. ఎంపీ ఈటల రాజేందర్? అనంతరం పరిణామాల దృష్ట్యా బీజేపీలో చేరిన కూడా కమిషన్? విచారణకు పిలిచింది. సహజ న్యాయసూత్రం ప్రకారం ముగ్గురి వాదనలను వినాలని కమిషన్? నిర్ణయించింది. ముగ్గురి వాగ్మూలాలను పీసీ ఘోష్? కమిషన్? రికార్డ్ చేసుకోనుంది.

**2024 మార్చి నుంచి 3 బ్యారేజీలపై విచారణ** మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్?ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్? పీసీ ఘోష్? నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పాటైన ఈ కమిషన్? నిర్మాణం, డిజైన్?, నిర్వహణ, పే అండ్? ఎకౌంట్స్?, క్వాలిటీ కంట్రోల్?, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు,

మిగతా 3లో..

## రీయింబర్స్‌మెంట్‌కోసం కాలేజీల పోరు

- కోర్టును ఆశ్రయించాలని ఆలోచన
- ప్రముఖ కాలేజీ హైకోర్టులో పిటిషన్

**టి మీడియా, జూన్ 2,హైదరాబాద్ బ్యూరో :**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ఇంజినీరింగ్ కాలేజీలు కోర్టు బాట పడుతున్నాయి. ఓ ప్రముఖ కాలేజీ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ యాజమాన్యానికి అనుకూలంగా తీర్పు వచ్చింది. దీంతో మరికొన్ని కాలేజీలు అదే దారిలో నడిచేందుకు సిద్ధం అవుతున్నాయి. సుమారు మూడు సంవత్సరాల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో ఇప్పటివరకు ఏదో విధంగా నెట్టుకొచ్చిన ప్రముఖ కాలేజీలు సైతం సిబ్బందికి జీతాలు చెల్లించలేక కోత పెడుతున్నాయి.

తెలంగాణలో ఉన్నత విద్యకు సంబంధించి 2022-2023 నుంచి 2024-2025 అంటే గత ఆర్థిక సంవత్సరం వరకు రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజు (ఆర్‌టీఎఫ్) పేరిట సుమారు రూ.7,500 కోట్ల వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆయా కాలేజీలకు చెల్లించాల్సి ఉంది. అందులో సగానికిపైగా ఇంజినీరింగ్ కాలేజీలకే చెల్లించాల్సి ఉంది. ప్రముఖ కాలేజీల్లో పది వేల లోపు ర్యాంకర్లు ప్రవేశాలు పొందుతారు. వారికి పూర్తి ఫీజు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన కాలేజీల్లో రూ.35,000 మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్



పేరిట చెల్లిస్తుంది. మిగిలిన మొత్తాన్ని స్టూడెంట్స్ చెల్లిస్తారు. ఈ కారణంగా టాప్ కాలేజీలకు భారీగా బకాయిలు ఉండటంతో సతమతం అమవుతున్నాయి.

**శాలరీ చెల్లించేందుకు ఇబ్బంది**

సుమారు మూడు సంవత్సరాల బకాయిలు పేరుకుపోవడంతో బోధన, బోధనేతర సిబ్బందికి శాలరీలు చెల్లించడం కాలేజీలకు కష్టంగా మారింది. హైదరాబాద్ శివారులోని ఓ కాలేజీ ఏప్రిల్ నెల జీతం సగమే ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి బోధనా రుసుములు వచ్చిన తరువాత మిగిలిన మొత్తాన్ని ఇస్తామని చెప్పింది. సిటీలో 4 దశాబ్దాల క్రితం నెలకొల్పిన మరో కాలేజీకి రూ.60 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. యాజమాన్య కోటా సీట్లను సైతం మెరిట్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుకు కేటాయించే ఆ కాలేజీల ఇప్పుడు నెలనెలా శాలరీ చెల్లించేందుకు ఇబ్బంది పడుతోంది. ఇక చిన్న కాలేజీలు నెలల తరబడి జీతాలు ఇవ్వడం లేదు.

**నాలుగు వారాల్లో చెల్లించాలి**

ఘట్‌కేసర్‌లోని శ్రీనిధి కళాశాల తమకు రూ.92 కోట్ల బోధనా రుసుంల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని, తాము నెలకు రూ.5 కోట్లు జీతాలకు ఇవ్వాలని, ఈ పరిస్థితుల్లో తాము విద్యాసంస్థను నడిపే పరిస్థితి లేదని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దాంతో ఇప్పటికే రూ.41.27 కోట్లకు ఆర్థిక శాఖ టోకెన్లు జారీ చేసినందున ఆ మొత్తాన్ని 4 వారాల్లో చెల్లించాలని కోర్టు ఇటీవల మధ్యంతర తీర్పును ఇచ్చింది. వాటిని వాయిదాల రూపంలో కూడా చెల్లించవచ్చని, మొదటి వాయిదా రూ.10 కోట్లు 2 వారాల్లో చెల్లించాలని ఆర్థిక శాఖను ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మొదటి వాయిదా చెల్లించింది. దీంతో మరికొన్ని కాలేజీలు అదేబాటలో నడిచేందుకు సమాలోచనలు చేస్తున్నాయి.ఇప్పుడు హైకోర్టుకు సెలవులున్నాయని, అవి పూర్తికాగానే 50 నుంచి 60 కళాశాలలు పిటిషన్ దాఖలు చేయాలని భావిస్తున్నాయని ఓ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ తెలిపారు. తమకు కూడా బకాయిలు విడుదల చేయాలని ఫార్మసీ కళాశాలల సంఘం తరఫున ఇటీవల పిటిషన్ దాఖలు చేశామని, విచారణకు రావాల్సి ఉందని సంఘం గౌరవాధ్యక్షుడు రాందాస్ తెలిపారు. ఇప్పటికే మూడు సంవత్సరాల బకాయిలు ఉన్నాయని, కనీసం కొత్త విద్యా సంవత్సరం (2025-2026) నుంచైనా రీయింబర్స్‌మెంట్‌ను విద్యార్థుల ఖాతాల్లోనే జమ చేయాలని, వారి నుంచి ఫీజు మొత్తాన్ని వసూలు చేసుకునేందుకు తమకు అనుమతి ఇవ్వాలని ఫార్మసీ కాలేజీల సంఘం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.



## దేశంలోనే సుసంపన్నరాష్ట్రంగా తెలంగాణ

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

3లో..

# శిర్డీ హుండీ లెక్కింపులో చేతివాటం

- రూ.లక్షన్నర కొట్టేసిన నారాయణ్

**టి మీడియా, జూన్ 2,శిర్డీ :**

శిర్డీలో సాయిబాబా సంస్థాన్ ఉద్యోగి ఒకరు చేతివాటం చూపించారు. భక్తులు సాయిబాబాకు వేసే విరాళాలను దొంగిలించారు. సాయి సంస్థాన్?లోని అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి దక్షిణ హుండీలో డబ్బు లెక్కిస్తుండగా పెద్ద మొత్తంలో నగదు దొంగిలించాడని ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై సాయిబాబా సంస్థాన్ శిర్డీ పోలీసులకు ఫిర్యాదు చేయడం వల్ల ఉద్యోగిపై కేసు నమోదైంది.

**సీసీటీవీలో రికార్డు**

దేశ, విదేశాల నుంచి రోజు వేలాది మంది భక్తులు సాయిబాబా దర్శనం కోసం శిర్డీ వస్తారు. బాబా దర్శనం అనంతరం హుండీలో విరాళాలు వేస్తారు. సాయి సంస్థాన్ వారానికి రెండుసార్లు (శుక్ర, మంగళవారాల్లో) సాయి భక్తులు వేసే కానుకలను లెక్కిస్తుంది. అయితే ఏప్రిల్ 25 (శుక్రవారం) విరాళాలను ఉద్యోగులు లెక్కిస్తుండగా అధికారులు సీసీటీవీ ఫుటేజ్?లను పరిశీలిస్తున్నారు. అప్పుడు ఉద్యోగి బాలాసాహెబ్ నారాయణ్ గోండ్కర్ కొన్ని అనుమానాస్పద కదలికలను గమనించారు. ఆ తర్వాత అంతకుముందు అతడు విరాళాలను లెక్కించిన సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు.



**రూ.లక్షన్నర కొట్టేసిన ఉద్యోగి**

అప్పుడు బాలాసాహెబ్ నారాయణ్ గోండ్కర్ ఏప్రిల్ 4, 8,11 తేదీలలో లెక్కింపు సమయంలో కొన్ని రూ. 500 నోట్ల కట్టలను తెలివిగా దాచి దొంగిలించాడు. సాయిబాబా సంస్థాన్ అంచనా ప్రకారం ఆ మొత్తం రూ.లక్షన్నర ఉంటుందని తెలుస్తోంది. సీసీటీవీ ఫుటేజీలో గోండ్కర్ తన తొడ కింద, బట్టలలో, నోట్ల లెక్కింపు యంత్రం వెనుక నోట్ల కట్టలను దాచిపెట్టినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ క్రమంలో సాయిబాబా సంస్థాన్ ఉద్యోగి బాలాసాహెబ్ గోండ్కర్?ను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేశారు.

సాయి భక్తుల నుంచి వచ్చిన విరాళాలను సంస్థాన్ శిర్డీలోని వివిధ అభివృద్ధి పనులకు ఉపయోగిస్తుంది. భక్తుల సౌకర్యాల కోసం వాడుతుంది. అలాగే శిర్డీ, పరిసర ప్రాంతాలలోని పాఠశాలల, కాలేజీలు, ఆస్పత్రిని ఉచితంగా నడిపుతారు. ఈ క్రమంలో సాయినాథుడికి భక్తుల సమర్పించిన విరాళాలు కొట్టేసిన ఉద్యోగిపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతడు ప్రస్తుతం ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన వెంటనే ఉద్యోగిపై తదుపరి చర్యలు తీసుకుంటామని శిర్డీ పోలీసులు తెలిపారు. కొన్నేళ్ల క్రితం ఒక ఉద్యోగి విరాళాలను దొంగిలించాడు. అప్పుడు అతడిపై కేసు నమోదు చేశారు. అలాగే ఉద్యోగం నుంచి తొలగించారు. అలాంటి చోరీల సంఘటనలు జరగకుండా నిరోధించడానికి సాయిబాబా సంస్థాన్ విరాళాల లెక్కింపు గదిలో సీసీటీవీలను ఏర్పాటు చేసింది. కానుకల లెక్కింపు సమయంలో ఉద్యోగులు పాకెట్స్ లేని ప్రత్యేక బట్టలు ధరిస్తారు. డబ్బు లెక్కించి బయటకు వచ్చిన తర్వాత వారిని సెక్యూరిటీ గార్డులు తనిఖీ చేస్తారు. ఇంత గట్టి భద్రత ఉన్నప్పటికీ ఉద్యోగి గోండ్కర్ విరాళాలను కొట్టేయడం గమనార్హం.

# గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

**టీ మీడియా, జూన్ 2 ,దేవరకద్ర:**



మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర మండలం మినిగొనిపల్లి గ్రామంలో తెలుగు విజయమ్మ కొత్త ఇల్లు (ఇందిరమ్మ ఇంటి) ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి, వారితోపాటు సహపంక్తి భోజనం చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి , ఈ సందర్భంగా తమకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయడమే కాక, గృహప్రవేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే జియంఆర్ కి ఘన స్వాగతం పలికి, ధన్యవాదాలు తెలియజేసిన తెలుగు విజయమ్మ. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు.గత ప్రభుత్వంలో మినిగొనిపల్లి గ్రామంలోనే కాదు దేవరకద్ర మండలంలో ఎక్కడ కూడా ఒక డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదన్నారు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మినిగొనిపల్లి గ్రామంలో 82 ఇండ్లను మంజూరు చేయడమే కాక ప్రస్తుతం ఇంటి నిర్మాణం పూర్తి చేసిన విజయమ్మ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి లక్ష రూపాయల చెక్కును స్వయంగా అందజేయడమే కాక మిగతా మూడు లక్షల రూపాయలను అధికారులు అందజేశారని, త్వరలో మిగతా లక్ష రూపాయలు విజయమ్మ అకౌంట్ లో జమ అవుతాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు.మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**టీ మీడియా జూన్ 2, ఖమ్మం :**

జూన్ రెండవ తారీఖున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం కార్యాలయంలో రెడ్ క్రాస్ మరియు ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ సహకారంతో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మరియు డిస్కో ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ తెలంగాణ తల్లి మరియు ప్రొఫెసర్ జయశంకర్ గారి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఏర్పాటుకు గల ఉద్యమ చరిత్రను, తెలంగాణను సాధించడంలో ఎంతోమంది అమరులు అయ్యారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ఈ యొక్క తెలంగాణ ఉద్యమం ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఆవిర్భవించినదని పేర్కొన్నారు.

ప్రస్తుతం ఉన్న మన తెలంగాణ ప్రభుత్వంలో గల ఉచితాలను రద్దు చేయాలని, రాజకీయ మరియు ప్రభుత్వ అధికారులు లంచాలు తీసుకోకుండా ప్రజలకు అవసరమయ్యే పనులను చేయాలని దీనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యులు సాధినేని జనార్దన్ రావు, రాయల వెంకటేశ్వర్లు, కోశాధికారి గోవర్ధనరావు, మూలగుండ్ల శ్రీహరి, కేదాసు నరసయ్య, జల్లా వెంకటేశ్వర్లు, తాత రాఘవయ్య, ఆంజనేయులు మరియు ఇతర కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా, జూన్ 2, మేడ్చల్ :**




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.అనంతరం స్వరాష్ట్ర సాధనలో ప్రాణత్యాగులైన అమరవీరులను స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన ఏర్పాటుతో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన శ్రీమతి సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ ఉద్యమ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియమ్మకు తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారన్నారు.స్వరాష్ట్ర సాధనలో సబ్బండా వర్గాలు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు కలలుగానే మిగిలిపోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం పుష్కరకాలంలో అడుగులువెస్తున్న క్రమంలో అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రజాపాలనలో కార్యరూపం దాలుస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, కాంగ్రెస్ మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, బీసి సెల్, ఎస్సి సెల్,మైనారిటీ సెల్,లేబర్ సెల్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవదళ్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్,ప్రజలతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎంపీ గడ్డం వంశీ కృష్ణ


**టీ మీడియా, జూన్ 2,జయశంకర్ భూపాలపల్లి:**



కాటారం మండలం గంగారం ఎస్సీ కాలని లో కారు బీభత్స ఘటన స్థలాన్ని పరిశీలించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ.యాక్సిడెంట్ గల కారణాలను అడిగి తెలుసుకున్న ఎంపీ ప్రమాదం జరిగి గంట అవుతున్న పోలీసులు స్పందించకపోవడంతో జిల్లా ఎస్పీ కిరణ్ కరే కు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ వంశీ క్రిష్ణ.ఫోన్ చేసిన ఎందుకు స్పందించడం లేదని ప్రజల ప్రాణాలతో ఎందుకు చెలగాటం ఆడుతున్నారని ఫైర్ డ్రింక్ చేసి రాష్ డ్రైవింగ్ పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేయకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం మృతి చెందిన డెడ్ బాడీ ని, తీవ్ర గాయాల పాలైన కుటుంబ సభ్యులను పరామర్శించిఓదార్చారు.భాదితులను న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చిన ఎంపీ.పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాలని వాసులు దళితులమనే చిన్న చూపు చూస్తున్నారని ఆగ్రహంరోడ్డు పై సుమారు డెడ్ బాడీ రెండు గంటలు ఉన్న కనీసం పోలీసులు రాలేదని ఆవేదన

# మున్సిపల్ సిబ్బందితో స్వచ్ఛత ప్రతిజ్ఞ

**టీ మీడియా, జూన్ 2, మేడ్చల్ :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బంది అందరితో "స్వచ్ఛత ప్రతిజ్ఞ" చేయించారు ప్రతి ఒక్కరూ ఇంటి నందే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చేసి మీ ఇంటికి వచ్చే స్వచ్ఛత ఆటోకి అందించాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేయవద్దని అలా వేసిన వారిపైన జరిమానా విధిస్తామని, మున్సిపల్ స్వచ్ఛ ఆటో నుంచి వచ్చి చెత్తను మున్సిపల్ డంపింగ్ యార్డ్ వద్ద ఉన్నటువంటి డి ఆర్ సి సి వద్ద తడి చెత్త పొడి చెత్తగా వేరుచేసి తడి చెత్తను కంపోస్ట్ చేయడం జరుగుతుంది పొడి చెత్తను రీసైక్లింగ్ కి పంపియడం జరుగుతుంది, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వర్షాకాలంలో భాగంగా ముందస్తుగా శుభ్రపరచాలని, దోమల వ్యాప్తి చెందకుండా ముందుగా యాంటీ లార్వా మందును నీళ్లు నిలువ ఉన్న ప్రదేశాలలో చల్లాలని అదే విధంగా సాయంత్రం వేళలో ఫాగింగ్ చేయాలని, ప్రతి ఒక్కరూ శ్రమదానంలో భాగంగా మున్సిపల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా అందరూ మొక్కలు నాటాలని వణముతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి పబ్లిక్ టాయిలెట్లు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని, అదేవిధంగా మున్సిపల్ రోడ్స్ మరియు డ్రైనేజీలు రిపేర్లు చేయాలని వివరించినారు, ఆ తర్వాత మున్సిపల్ ఆఫీస్ నుండి గండిమైసమ్మ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి చౌరస్తానందు మానవహారం నిర్వహించినారు, ఈ కార్యక్రమంలో గండి మైసమ్మ తాసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్, మున్సిపల్ మేనేజర్ లక్ష్మయ్య, రెవిన్యూ ఆఫీసర్ ప్రభాకర్, మున్సిపల్ ఇంజనీర్ సురేందర్ నాయక్, వార్డ్ ఆఫీసర్లు మెప్మా మహిళ గ్రూప్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరం

- 300 మందికి పరీక్షలు

**టీ మీడియా, జూన్ 2, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలో 20 వ వార్డు గాంధీనగర్ లో జూన్ 2, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వనపర్తి బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావుపల్లె సునీల్ వాల్మీకి,బీఆర్ఎస్ సోషల్ మీడియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం. 20వార్డ్ అభయ ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర బి.ఆర్.ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ వాల్మీకి ఆధ్వర్యములో శ్రీ సాయి నేత్రాలయ కంటి ఆసుపత్రి నిర్వహించిన వైద్య శిబిరంలో ప్రజలు, వృద్ధులు పాల్గొని పరీక్షలు నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, రమేష్ గౌడ్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం స్ఫూర్తిగా కంటి వైద్య శిబిరం వినియోగించుకున్న ప్రజలకు అభినందనలు తెలిపారు, పేద ప్రజలను దృష్టి లో పెట్టుకొని ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, గౌరవ తాజా



మాజి కౌన్సిలర్స్ ఉంగుళం తిరుమల్, కంచ రవి, వసంత, రహీం, గులాం ఖాదర్, ఎర్రశ్రీను, ఇమ్రాన్ బిన్ అలీ, వార్డు అధ్యక్షులు కాలూరి రవి,యూత్ అధ్యక్షులు సూర్యావంశం గిరి, జిల్లా కోఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్, సునీల్ వాల్మీకి, మండల యూత్ అధ్యక్షులు చిట్యాల రాము, డేగ మహేశ్వర్ రెడ్డి,వెంకటేష్, అలీం, సయ్యద్ జావీద్, అఫ్రోజ్, నల్లబోతుల నరసింహ, క్రాంతికుమార్, నంస శంకర్ బుచ్చి బాబు, అరుణ్ వాల్మీకి, ప్రణీత్ వాల్మీకి, జాషువా, భాను యాదవ్, శ్రవణ్ కుమార్, ఉదయ్, కురుమూర్తి, అన్నపూర్ణ, యస్ రాధా అలివేలు, శామీమ్, చిట్టెమ్మ, అంజనమ్మ, బాలమ్మ, మణెమ్మ, గిరమ్మ, శంకరమ్మ, వెంకటమ్మ, గోకం శివ, బెక్కరి రాము ముఖ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, జూన్ 2 ,ఆత్మకూర్ :**




మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో స్థానిక మునిసిపాలిటీ కార్యాలయం దగ్గర మున్సిపల్ కమిషనర్ జెండా ఎగురవేయగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ చాంద్ పాషా జండా ఎగరవేశారు. ఎంపీపీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ జెండా ఎగరవేశారు. వివిధ ప్రభుత్వ కార్యాలయంలో జెండా పండుగ ఘనంగా అంగరంగ వైభవంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ తల్లికి పూలమాలలు సమర్పించి అనంతరం అమరవీరులను స్మరించుకుంటూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది ప్రభుత్వాధికారులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రముఖులు పట్టణ పెద్దలు మేధావులు మహిళా సంఘం సభ్యులు పట్టణ యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఎల్ఓసి అంద చేసిన దుద్దిల శ్రీధర్ బాబు

**టీ మీడియా, జూన్ 2, మంథని :**



మంథని నియోజకవర్గం ముత్తారాం మండలంలోనీ ఓడేడు గ్రామానికి చెందిన కట్కూరి సుజాత గారికి అనారోగ్య వైద్య చికిత్సకి సంబంధించిన 75,000 లోకల్ నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలుపగా వెంటనే సీఎం ఆర్ ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి 75 వేల మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.75 వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కిధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**టీ మీడియా ,జూన్ 2 ,ఆత్మకూరు:**



జూన్ 2, 60 ఏండ్ల కల నిజమైన రోజు,దశాబ్దాల ఆశయాలు..ఆశలు.. ఆకాంక్షలు.. కలలు ఫలించిన రోజుసుదీర్ఘ స్వప్నం, సాకారమైన దినం నేడుఉద్యమనాయకులు కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్రాన్ని సాధించుకొని అభివృద్ధి సాధిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచింది మన తెలంగాణ. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగాబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుమేరకు.. మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆదేశానుసారం ఈరోజు ఆత్మకూరు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ పట్టణ అధ్యక్షులు జానకి రాములు ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని పార్టీ జెండా కట్ట దగ్గర పార్టీ జెండాను ఆవిష్కరించిన ఆత్మకూరు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. అనంతరం ఈ శుభ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేస్తూ, తెలంగాణ రాష్ట్ర సాధకుడు,ఉద్యమ నాయకులు కేసీఆర్ కు ధన్యవాదములు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు,ఆత్మకూరు ప్రజలకు మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఆత్మకూరుబి ఆర్ ఎస్ పార్టీ నాయకులు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, జూన్ 2, మంచిర్యాల :**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. వేడుకలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ తెలంగాణ ప్రభుత్వ సలహాదారు శ్రీ హర్కర వేణుగోపాలరావు జిల్లా కలెక్టర్ డీఎఫ్ఓ , ఇతర అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ, రాష్ట్రాభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.



# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- పాల్గొన్నడాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, జూన్ 2, వనపర్తి బ్యూరో :**

అమరవీరుల త్యాగాలు, సోనియా గాంధీ సహకారంతోనే స్వరాష్ట్ర కలనూ సాదించుకున్నాం.ప్రతి గడపకు సంక్షేమ పథకాలను చేర్చినప్పుడే ప్రతి ఇంటా సంతోషం చూసినప్పుడే ప్రజా ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది అని డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు తెలిపారు.నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న చిన్నారెడ్డి.నాగర్ కర్నూల్ జిల్లా కు చెందిన తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులకు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగాజిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాని పురస్కరించుకుని తెలంగాణ అమరవీరులకు ఈ వేడుకలు అంకితమని చిన్నారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నృత్య ప్రదర్శనలు చేసిన చిన్నారులకు చిన్నారెడ్డి , ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి , కలెక్టర్ బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అధికారులు,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి, గోపాల్ పేట్ సింగల్ విండో అధ్యక్షుడు రఘు, వనపర్తి మండల్ అధ్యక్షులు ఎత్తం చరణ్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, జూన్ 2, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని దుండిగల్ మున్సిపల్ పరిధిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ మున్సిపల్ ఆఫీస్ ముందు జెండా వందనం చేశారు అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించినారు, ఈ కార్యక్రమంలో గండి మైసమ్మ ఎమ్మార్వో సయ్యద్ అబ్దుల్ మతిన్ , మున్సిపల్, మండల సిబ్బంది పాల్గొన్నారు

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, జూన్ 2, మేడ్చల్ :**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ లోని బహుదూర్ పల్లి చౌరస్తాలో మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతు ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ జయరామ్, మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అవిజే జేమ్స్, బొంగునూరు కిషోర్ రెడ్డి, సక్కడి రంగయ్య, కృష్ణమూర్తి, పరశురామ్ గౌడ్, వేణు కుమార్, కరోల్ల సదానందం, జక్కుల మల్లేష్ యాదవ్, పోలీస్ జివెందర్ రెడ్డి, బెంబిడి మల్ల రెడ్డి, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, నాగభూషణం, ధర్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఎండి లయక్, గణేష్, పెరిక శివ, పందరి, సంతోష్ ముదిరాజ్, సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, ఎండి జాకీర్, బేకు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షురాలు స్వాతి, సుజాత యాదవ్, కార్యకర్తలు భారీ ఎత్తున్న పాల్గొన్నారు.

# ఉద్యమకారుల త్యాగాలను గుర్తించిన కాంగ్రెస్

- ఎన్ఎస్యుఐ జిల్లా నాయకులు

**టీ మీడియా, జూన్ 2, వనపర్తి బ్యూరో :**




సకల జనులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్ఎస్యుఐ జిల్లా నాయకులు.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అదేశాల మేరకు ఈ సందర్భంగా మలిదశ ,తొలిదశ ఉద్యమకారులకు స్మరించుకుంటూ వనపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక ఉద్యకారుల్లో ఒకరైన కీర్తి శేషులు హౌదేకార్ నర్సోజీ సతీమణి లక్ష్మి బాయ్ ని, లతీఫ్, నిరంజన్ అలీ, గౌడ్, లవకుమార్ చారి, బోయ మురళి,గోపాల కృష్ణ లను శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్యుఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ మాట్లాడుతూ దశాబ్దాల పోరాటం,తెలంగాణ నేల ఆరాటం ,వందలాది యువత ఆత్మ బలిదానం కలిపితేనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాక్షాత్కారం. అంతే కాదు మన తెలంగాణ మట్టి పోరాట స్ఫూర్తితో రాష్ట్ర ఏర్పాటు కోసం ఆత్మ త్యాగం చేసినా ఎంతోమంది అమరుల ఆకాంక్షల సాధన కోసం ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం సాధ్యమైనది. 2047నాటికి దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే తెలంగాణను నంబర్ వన్ స్థానంలో నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోందని జిల్లా నాయకులు శ్రీకాంత్ తెలిపారు. ఈ క్రమంలో పారదర్శకమైన పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నడిపించడానికి ప్రజలందరూ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలన్న ఆంకాక్షను వ్యక్తం చేశారు.బిఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు కోట్లరవి ఎన్ఎస్యుఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ , గంధం కుమార సంగక్కర ,అనిల్, ఎంజీ నబీల్ దిలీప్,కిరణ్, పాల్గొన్నారు .

# ట్రాన్స్ జెండర్ దంపతులను పేరెంట్స్ అంటే చాలు

- కేరళ హైకోర్టు సంచలన తీర్పు

**టి మీడియా, జూన్ 2,తిరువనంతపురం :**

ట్రాన్స్ జెండర్ దంపతుల బిడ్డ జనన ధ్రువీకరణ పత్రం విషయంలో కేరళ హైకోర్టు చారిత్రాక తీర్పు వెలువరించింది. ట్రాన్స్ జెండర్ కపుల్ తమ పిల్లల బర్త్ సర్టిఫికేట్?లో తల్లి, తండ్రి అనే వివరాలు ప్రత్యేకంగా నమోదు చేయాల్సిన అవసరం లేదని, పేరెంట్స్ అని రిజిస్టర్ చేస్తే చాలని వెల్లడించింది. కేరళలోని మొట్టమొదటి ట్రాన్స్ జెండర్ జంట దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపింది కేరళ హైకోర్టు. ఈ క్రమంలో జస్టిస్ జియాద్ రెహమాన్ ఈ తీర్పును ఇచ్చారు.





**అసలేం జరిగిందంటే?**

కోజీకోడ్?కు చెందిన ఓ ట్రాన్స్ జెండర్ జంట బిడ్డ జనన ధ్రువీకరణ పత్రంలో తండ్రి, తల్లి పేర్లను చేర్చారు అధికారులు. ట్రాన్స్ మ్యాన్?గా మారిన సహద్?ను తల్లిగా, ట్రాన్స్ ఉమెన్?గా మారిన జియాను తండ్రిగా పేర్కొన్నారు. ఇది ఆధార్ పత్రాలతో సహా పలు విషయాల్లో గందరగోళానికి కారణమవుతుందని ట్రాన్స్ జెండర్ జంట వాదించింది. దీనిని సవరించమని కోజీకోడ్ కార్పొరేషన్?కు దరఖాస్తు చేసుకుంది. అందుకు కోజీకోడ్ కార్పొరేషన్ తిరస్కరించింది. దీంతో చిన్నారి తల్లిదండ్రులు సహద్, జియా కేరళ హైకోర్టును ఆశ్రయించారు. పేరెంట్స్ అనే కాలమ్?లో తల్లి, తండ్రి పేర్లను ప్రత్యేకంగా ప్రస్తావించకుండా తమ పేర్లను చేర్చాలనేది వారి డిమాండ్. దీనిని హైకోర్టు సింగిల్ బెంచ్ ఆమోదించింది. ఈ క్రమంలో పిల్లల జనన ధ్రువీకరణ పత్రంలో తల్లిదండ్రుల లింగ గుర్తింపును వెల్లడించకూడదని హైకోర్టు ప్రత్యేకంగా ఆదేశించింది.కేరళ జనన మరణాల నమోదు నియమాలు, 1999లోని సెక్షన్ 12 ప్రకారం, కోజీకోడ్ కార్పొరేషన్ జనన ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేసింది. అందులో తండ్రి పేరు జియా పావెల్ (ట్రాన్స్ జెండర్), తల్లి పేరు సహద్ (ట్రాన్స్ జెండర్) అని నమోదు చేసింది. అయితే బిడ్డ జీవసంబంధమైన తల్లి పురుషుడిగా జీవిస్తున్నందున తాము 'తల్లిదండ్రులు' అని పేర్కొంటూ సర్టిఫికెట్ కోసం చేసిన దరఖాస్తును కోజీకోడ్ కార్పొరేషన్ తిరస్కరించడంతో ట్రాన్స్ జంట కోర్టును ఆశ్రయించింది. తండ్రి, తల్లి పేర్లను ప్రత్యేకంగా నమోదు చేయడం వల్ల పిల్లల పాఠశాల అడ్మిషన్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ లో సాంకేతిక సమస్యలు తలెత్తవచ్చని కూడా పిటిషన్ లో పేర్కొంది.

**2023లో చిన్నారి జననం**

గత ఐదేళ్లుగా సహజీవనం చేస్తున్న ట్రాన్స్ జంట సియా పావెల్, సహద్ 2023 ఫిబ్రవరి 8న తమ మొదటి బిడ్డను జన్మనిచ్చారు. ఉమ్మత్తూర్‌కు చెందిన ఈ జంట ఇతర ట్రాన్స్ జెండర్?ల కంటే భిన్నంగా ఆలోచించారు. తమ కోసం ఒక బిడ్డను కనాలనుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరూ 'హార్మోన్? థెరపీ' చేయించుకున్నారు. సహద్ హార్మోన్ థెరపీ, రొమ్ము తొలగింపు శస్త్రచికిత్స చేయించుకున్నాడు. కానీ గర్భాశయాన్ని తొలగించే సర్జరీ చేసేటప్పుడు బిడ్డను కనాలనే కోరిక తలెత్తింది. దీంతో క్లాసికల్ డ్యాన్స్ టీచర్ అయిన సియా ట్రాన్స్ ఉమెన్?గా మారడానికి శస్త్రచికిత్స చేయించుకోలేదు. ఈ క్రమంలో ఆ ట్రాన్స్ జంట బిడ్డను కనాలనే కల నెరవేరింది.సహద్?కు రొమ్ము తొలగింపు శస్త్రచికిత్స జరిగినందున ఆమె తన బిడ్డకు తల్లిపాలు ఇవ్వలేకపోయింది. దీంతో కోజికోడ్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలోని మిల్క్ బ్యాంకు ద్వారా బిడ్డకు పాలు తీసుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు సహద్, జియా తమ చిన్నారికి సబియా సహద్ అని పేరు పెట్టారు.

# బతికుండగానే చంపేశారయ్యా

- రేషన్‌కార్డులో కొడుకు పేరు చేర్చాలని ఆవేదన

**టి మీడియా, జూన్ 2,కాకినాడ:**

తన కొడుకు బతికి ఉండగానే రేషన్‌కార్డులో చంపేశారని ఓ తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. అందులో తన కొడుకు పేరు రేషన్ కార్డులో చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఆ తల్లి మంత్రి నాదెండ్ల మనోహర్‌కు విన్నవించారు. కాకినాడకు వచ్చిన మంత్రికి వినతిపత్రం అందజేశారు .సచివాలయానికి మ్యాపింగ్ కాకినాడ మల్లయ్య అగ్రహారానికి చెందిన యాండ్రపు వెంకటలక్ష్మితో పాటు కుటుంబ సభ్యులు నలుగురుతో కలిపి గత టీడీపీ ప్రభుత్వంలో రేషన్ కార్డు ఉంది. అందులో కాలమ్మ అనే వృద్ధురాలు మృతి చెందారు. జగన్ ప్రభుత్వం వచ్చాక రేషన్‌కార్డులను సచివాలయానికి మ్యాపింగ్ చేశారు.అందులో మరణించిన కాలమ్మ ఆధార్‌కార్డును నమోదు చేయకుండా, యాండ్రపు వెంకటలక్ష్మి కుమారుడు హరీష్ ఆధార్ కార్డును మ్యాపింగ్ చేశారు. దీంతో ఆమెకు బదులు హరీష్‌ను డిలీట్ ఆప్షన్‌లో పెట్టారు. ఇది గుర్తించిన కార్డుదారులు కార్డులో అతని పేరు చేర్చాలని ఎన్నోసార్లు కార్యాలయానికి వెళ్లారు. వారు మాత్రం అతడు మృతి చెందాడని చెబుతున్నారు. ఇదేకాకుండా అనేక పథకాలకు రేషన్?కార్డు ప్రామాణికం కావడం వల్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ వచ్చే పరిస్థితి లేకపోవడంతో ప్రభుత్వ కళాశాలలో చేరి డిగ్రీ చేయాల్సి వస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.సచివాలయ సిబ్బంది నిర్వాకంతో: గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో సచివాలయ సిబ్బంది నిర్వాకంతో ఈ పరిస్థితి ఎదురైందని మంత్రికి ఆమె విన్నవించారు. గత 5 ఏళ్లలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, కూటమి సర్కారు మంజూరు చేస్తున్న క్రమంలో తమ కుమారుడి పేరు చేర్చాలని వేడుకున్నారు. తమ కుమారుడు చదువుకోవడానికి రాయితీలు రావట్లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్య విన్న మంత్రి కలెక్టర్? వద్దకు వెళ్లాలని సూచించారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తామని మంత్రి నాదెండ్ల ఆమెకు హామీ ఇచ్చారు.



## అమరవీరుల త్యాగాలతోనే రాష్ట్ర ఏర్పాటు

- బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, జూన్ 2, మేడ్చల్ :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయం నందు జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి ఆలోచన విధానం, రాష్ట్ర సాధన సంకల్పంతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, సలహాదారులు బల్వంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి మురళీ గౌడ్, ఉపాధ్యక్షులు లింగం గౌడ్, నాగేష్ కుర్మ, నరహరి గౌడ్, జాయింట్ సెక్రటరీ ఆకుల సందీప్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బిక్షపతి గౌడ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, యేసు, ఆటో బలరాం, కాలే నాగేష్, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, కాలే గణేష్, నారాయణ, కుంట వేణు, విజయ్ హరీష్, సత్య నారాయణ యాదవ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.






## పాఠశాలలో రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, జూన్ 2, వనపర్తి బ్యూరో :**

మరికల్ పట్టణంలోని ప్రతిభ హై స్కూల్ లో రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర సాధనకై అసువులు బాసిన అమరవీరుల పోరాటాలను,వారి త్యాగాలను స్మరించుకొని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేసిన పాఠశాల చైర్మన్ హనుమంత్ రెడ్డి. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మరికల్ పట్టణంలోని ప్రతిభ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల చైర్మన్ హనుమంత్ రెడ్డి , పాఠశాల ఎజిఎమ్ తమిళ్ అరసన్, ప్రిన్సిపాల్ శ్రీదేవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భరతమాత చిత్రపటానికి , తెలంగాణ రాష్ట్ర పితామహుడు జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రకాశనం చేసి వందనం సమర్పించి, జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హనుమంత్ రెడ్డి, పాఠశాల ఎజిఎమ్,ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు ఆనాటి రాజుల కాలం నుండి నిజాం రాజు పరిపాలన వరకు బానిసలుగా ఉంటూ ఈ ప్రాంత ప్రజలు విముక్తి పొందినా,బానిసత్వం పోలేదు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల చైర్మన్ హనుమంత్ రెడ్డి, పాఠాశాల ఏజీఎం తమిళ్ అరసన్,ప్రిన్సిపల్ శ్రీదేవి పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని అందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



## పోలీస్ స్టేషన్లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక

**టీ మీడియా, జూన్ 2, మేడ్చల్:**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలను ఉద్దేశించి జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రతి అంశంలో నెంబర్ వన్ కావాలంటే శాంతి భద్రతల పరిరక్షణకు ప్రదానం జీడిమెట్ల పోలీస్ సిబ్బంది తమ వంతు బాధ్యతగా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎస్ కనకయ్య, ఎస్సైలు, కానిస్టేబుల్ సిబ్బందిలు పాల్గొన్నారు.



## క్రీడాకాలకు చేయూత నీచ్చిన డీకే విశ్వ ప్రకాష్

**టి మీడియా, జూన్ 2 ,ఆత్మకూరు :**

ఆత్మకూరు మున్సిపల్ కేంద్రం లోని మినీ స్టేడియం వాలీబాల్ క్రీడాకారులకు 10 వాలిబాల్స్ ను అందచేసిన స్థానిక డి.కె కృష్ణ జువెల్లర్స్ అధినేత డి.కె విశ్వప్రకాశ్ ఆచారి. ఇట్టి కార్యక్రమంలో కోచ్ ఖాదర్ , క్రీడాకారులు బాలు, కిషోర్, దివాకర్, రియాజ్, ఆఫ్రోజ్, జిన్నారం శ్రీను మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం ప్రకాష్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ వాలీబాల్ క్రీడాకారులకు అండగా ఉంటానని మంచిగా ప్రాక్టీస్ చేసి జాతీయస్థాయి లో ఆత్మకూరు పెరు నిలబెట్టాలని తెలియచేసారు. అనంతరం సీనియర్ క్రీడాకారులు అందరూ ప్రకాష్ కు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు

# దేశంలోనే సుసంపన్నరాష్ట్రంగా తెలంగాణ

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**టీ మీడియా ,జూన్ 2 ,ఖమ్మం బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అలాగే జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కుల మతాలకతీతంగా విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని చెప్పారు.

**రెవెన్యూ శాఖ పటిష్టతకు చర్యలు**

రెవెన్యూ శాఖను పటిష్టం చేసేందుకు చర్యలు చేపట్టామని, ఇందులో భాగంగా ప్రతి గ్రామానికి పరిపాలన అధికారిని నియమిస్తున్నామని భట్టి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మన ఆడబిడ్డల ప్రయాణ ఖర్చులు ఆలోచించి వారి ప్రయాణ ఖర్చులు ఉచితం చేశామని గుర్తు చేశారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల విద్యుత్ వినియోగిస్తున్న వారికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, నిరాశ్రయులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించిందన్నారు. రైతులకు రుణ మాఫీ చేసి రైతులు తిరిగి రుణ మాఫీ పొందడానికి మార్గం సుగమం చేశామన్నారు. ప్రస్తుత యాసంగికి బోనస్ చెల్లించనున్నామని చెప్పారు.



**మద్దులపల్లిలో రూ.20 కోట్లతో మార్కెట్ యార్డ్**

మద్దులపల్లిలో 20 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మార్కెట్ యార్డ్ నిర్మించుకుంటున్నామన్నారు. ఇందిరా మహిళ శక్తి కింద మహిళా మార్ట్, మహిళ క్యాంటీన్ లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్వయం సహాయక సభ్యులతో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. గురుకులాల్లో చదివే విద్యార్థుల కు 40 శాతం డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. వంద ఎంబీబీఎస్ సీట్ల సామర్థ్యం కలిగిన మెడికల్ కాలేజీలను రూ.130 కోట్లతో నిర్మించామన్నారు. రూ.20 కోట్ల నిధులతో రోడ్డు ప్రమాద ఘటనలో చికిత్స అందించేందుకు అత్యవసర విభాగాలు నిర్మించామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులతో పాటు మైనార్టీ విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.

**ఖమ్మం నగరం చుట్టూ రింగ్ రోడ్డు**

ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులు రానున్నాయి, రింగ్ రోడ్డుకు చర్యలు చేపట్టామని భట్టి చెప్పారు. మున్నేరు నది పై తీగల వంతెన నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. అన్ని గ్రామ పంచాయతీలలో వైకుంఠ ధామం నిర్మించామన్నారు. అక్రమంగా గనులు తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి, 825 కేసులు నమోదు చేసి కోటి 36 లక్షల జరిమాన విధించడం జరిగిందని తెలిపారు. కొత్తగా కల్లూరు పట్టణాన్ని మున్సిపాలిటీ గా ఏర్పాటు చేశామన్నారు. సర్దార్ పటేల్ స్టేడియం లో 8 కోట్ల 50 లక్షలతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ ఏర్పాటు చేశామని, సీఎం కప్ పోటీలకు ఖమ్మం జిల్లా నుండి 382 మంది క్రీడాకారులు పాల్గొని 20 బంగారు పతకాలు, 12 వెండి, 15 కాంస్య పతకాలు సాధించారని అన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సంబరాలు

**టీ మీడియా, జూన్ 2, వనపర్తి బ్యూరో:**

రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశా నిర్దేశం చేస్తుందని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ నాగారి ప్రీతం అన్నారు.సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిలుగా రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రీతం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు.వ ఖ్యఅతిథి ముందుగా కలెక్టర్, శాసనసభ్యులతో కలిసి తెలంగాణ అమరవీరుల స్థూపానికి పుష్పగుచ్ఛంతో నివాళి అర్పించారు. అనంతరం వారు జాతీయ పతాకాన్ని ఎగురవేసి, ప్రజలకు శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులకు, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పోరాడిన వారి కుటుంబ సభ్యులను సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఐడిఓసి ఆవరణలో పోలీస్ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వైద్యశాఖ, జిల్లా వ్యవసాయ శాఖ, పురపాలక, గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను ముఖ్య అతిథితో పాటు, కలెక్టర్, ఎమ్మెల్యే సందర్శించి తిలకించారు.




## బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం

**టీ మీడియా, జూన్ 2 ,చిన్న చింతకుంట:**

మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ చిన్న చింతకుంట మండలంలో బిజెపి మండల నాయకుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబ్నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి. కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కాబట్టి కార్యకర్తలు నాయకులు సమిష్టిగా పనిచేసే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపికి అధిక మెజారిటీ వచ్చే విధంగా పనిచేయాలి అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక హామీని కూడా అధికార కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కూడా అమలు చేయని హామీలను ప్రశ్నించట్లేదు. ప్రశ్నిస్తున్నది బిజెపి పార్టీ మాత్రమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దశరథ అసెంబ్లీ కన్వీనర్ రమేష్, నంబీ రాజు జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి, నాయకులు గుబ్బా శ్రీను, వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్,హరినాథ్ జీ,నరసింహ,బాలస్వామి నరేందర్. రాము ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ ది ప్రజా సంక్షేమపరిపాలన

**టీ మీడియా, జూన్ 2, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బి.ఆర్.ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ శ్రేణులు అమరవీరులకు నివాళులు,తెలంగాణ తల్లికి పూలమాలలు సమర్పించినారు.జాతీయ జెండాను జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్,పార్టీ జెండా పట్టణ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్ ఎగురవేసి ఉత్సవాలను ప్రారంభించారు. నాయకులు కార్యకర్తలు అవతరణ దినోత్సవ కేకు కట్ చేసి సంబురాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కె.సి.ఆర్ ఆంధ్రపాలకుల బానిస పాలన నుండి తెలంగాణను విముక్తి చేయుటకు 14ఏండ్ల సుదీర్ఘ ఉద్యమం చేసి శూన్యంలో సునామి సృష్టించి తెలంగాణ రాష్ట్రన్నీ సాధించారని తెలిపారు. నేడు నియోజకవర్గం అభివృద్ధి లేక ఆగం అయిందని విమర్శించారు. ఈ కార్యక్రమములో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, పి.రమేష్ గౌడ్,నందిమల్ల. అశోక్,గంధం. పరంజ్యోతి,కురుమూర్తి యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు వనం. రాములు, వెంకటస్వామి,దిలీప్ రెడ్డి, బొల్లెద్దుల. బాలరాజు, మతీన్, చంద్రశేఖర్, కర్రేస్వామి, రఘుపతి రెడ్డి,మల్లారెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, ధర్మా నాయక్, జాత్రు నాయక్, గులాం ఖాదర్ ఖాన్, చిట్యాల. రాము, సూర్యవంశం. గిరి, జోహేబ్ హుస్సేన్, మాజీ కౌన్సిలర్స్,బండారు.కృష్ణ, నాగన్నయాదవ్,ఉంగ్లం. తిరుమల్, కంచె.రవి, ప్రేమ్నాథ్రెడ్డి, స్టార్.రహీమ్, సింగిల్విండోమాజీ అధ్యక్షులు విజయ్కుమార్, బానుప్రకాష్రావు, జగన్నాథంనాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

**టీ మీడియా, జూన్ 2, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లోకల్ బాడీ ఇన్చార్జి యాదయ్య తో పాటు టిఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, టీఆర్ఎస్ పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు మాజీ మునిసిపల్ చైర్మన్, మాజీ మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్,టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి,టిఆర్ఎస్ పార్టీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పెండెం నాగన్న యాదవ్,కంచె రవి,ఉంగ్లం తిరుమల్,స్టార్ రహీం, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నందిమల్ల రమేష్పాల్గొన్నారు.



## ఘోర రోడ్డు ప్రమాదం

- ఐదుగురు మృతి

**టీ మీడియా, జూన్ 2 , రంగంపేట :**

తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం వడిశలేరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆయిల్ ట్యాంకర్‌ను వెనకనుంచి కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. కారు రాజమహేంద్రవరం నుంచి కాకినాడ వైపు వెళ్తుండగా ఈఘటనచోటుచేసుకుంది.మృతులనురాజమహేంద్రవరం కవలగొయ్యికి చెందిన వారిగా గుర్తించారు. ప్రమాద ఘటనతో ఏడీబీ రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దగ్గర్లోని ప్రభుత్వ ఆస్పత్రికితరలించారు.



## ఆగస్టు 15 నాటికి భూ సమస్యలు పరిష్కరిస్తాం

(మొదటిపేజీ తరువాయి...)

ప్రక్రియ జరుగుతుందని మంత్రి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

**రాజీవ్ యువ వికాసానికి మరికొంత సమయం**

కొత్తగా 17 లక్షల మందిని రేషన్ కార్డులలో నమోదు చేశామని, కొత్త రేషన్ కార్డులు త్వరలోనే మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 58 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. సన్న రకం వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, రాజీవ్ యువ వికాసాన్ని సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికే లబ్ధి చేకూర్చాలని మరి కొంత సమయం తీసుకుంటున్నట్లు తెలిపారు.

## 11న కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి...)

నీటిపారుదల, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఇలా ఎందరినో విచారించింది. ఇప్పుడు తాజాగా కేసీఆర్?, హరీశ్?రావు, ఈటల రాజేందర్?లకు నోటీసులు పంపింది. వారు విచారణకు వస్తారేమో ఆ తేదీ వరకు ఆగాల్సిందే.కొండ పోచమ్మ సాగర్? రిజర్వాయర్?పై విజిలెన్స్? అండ్? ఎన్?ఫోర్స్?మెంట్? విచారణ : అలాగే కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగమైన కొండ పోచమ్మసాగర్? రిజర్వాయర్? నిర్మాణంలో అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఫిర్యాదుపై విజిలెన్స్? అండ్? ఎన్?పోర్స్?మెంట్? విచారణ ప్రక్రియను ప్రారంభించింది. విచారణలో భాగంగా ఈనెల 26 నుంచి వచ్చే నెల నాలుగో తేదీ వరకు విచారణకు రావాలని ఏకంగా 63 మంది ఇంజినీర్లను పిలిచింది. ఈ విచారణ ఎనిమిది రోజుల పాటు జరగనుండగా, రిజర్వాయర్? నిర్మాణ సమయంలో పని చేసిన ఏఈఈలు మొదలుకొని ఇంజినీర్? ఇన్? చీఫ్?ల వరకు హాజరు కావాల్సి ఉంది. విజిలెన్స్? అండ్? ఎన్?ఫోర్స్?మెంట్? రామచంద్రాపురం యూనిట్? ఎస్పీ, నీటిపారుదల శాఖ ఇంజినీర్? ఇన్? చీఫ్?కు రెండు రోజుల క్రితం లేఖ రాశారు.

## అమరవీరులకి నివాళ్ళులర్పించిన సిపిఐ నాయకులు

**టీ మీడియా, జూన్ 2, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సిపిఐ పార్టీ కార్యాలయములో సోమవారం పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకయాల లింగయ్య లు అమరవీరుల స్థూపానికి పూల మాల వేసి ఘన నివాళ్ళులు అర్పించారు.ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల మీద జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పాలకులు ఆదిశగా అభివృద్ధి చేయలేకపోయారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న అమర వీరుల ఆకాంక్షలు నెరవేరడం లేదని చెప్పారు.ఈ కార్యక్రమంలో మిట్టపెల్లి ఫౌల్, నక్క వెంకటాస్వామి,గొపు సారయ్య, మారాపెల్లి రవి, సిపిఐ నాయకులు తదితరాలు పాల్గొన్నారు.

